బీహార్‌లో 65 శాతం కోటా

- సంబంధిత బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- 50 శాతం సుప్రీం కోటా గీతను దాటిన వైనం
- సమగ్ర సర్వేతోనే మార్పులన్న సిఎం నితీశ్
- బిసిలకు అత్యంత పెద్ద పీట

పాట్నా : బీహార్‌లో 65 శాతం కులాలవారి కోటాకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ మేరకు అసెంబ్లీలో గురువారం తీసుకువచ్చిన బిల్లు ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలు, అత్యంత పేదరికంలో ఉన్న బిసిలకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో, విద్యా సంస్థలలో 65 శాతం రిజర్వేషన్ల కేటాయింపులకు ఈ బిల్లును ఉద్దేశించారు. రిజర్వేషన్ల కోటా 50 శాతం మించరాదని సుప్రీంకోర్టు నుంచి నిర్దేశిత రూలింగ్ ఉంది. ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించడం సుప్రీంకోర్టు పరిమితిని దాటినట్లు అయింది. అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందిన ఈ బిల్లు ఇక గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ సంతకంతో ఆమోద ముద్ర పొందాల్సి ఉంటుంది. తరువాత ఇది కోటా పెంపు చట్టంగా మారుతుంది. ఇప్పుడున్న కోటా చట్టానికి సవరణల బిల్లును ఇప్పటి అసెంబ్లీ సెషన్‌లోనే తీసుకువస్తామని రెండుమూడు రోజుల క్రితమే ముఖ్యమంత్రి తెలిపారు. అందుకు అనుగుణంగా ఇప్పుడు గురువారం ఈ బిల్లు తీసుకువచ్చారు. రాష్ట్రంలో కులగణన క్రమంలో పలు సామాజిక వర్గాల ఆర్థిక సామాజిక పరిస్థితి గురించి పలు విషయాలు వెలుగులోకి వచ్చాయని, వీటిని పరిగణనలోకి తీసుకుని ఆయా కులాలు వర్గాలకు కోటా పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఈ బిల్లు ప్రవేశపెట్టే దశలో తెలిపారు.

సిఎం సెక్స్ వ్యాఖ్యలపై నిరసనల వేడి నడుమే

మహిళలపై వివాదాస్పదమైన లైంగిక వ్యాఖ్యలకు దిగి చిక్కుల్లో పడ్డ ముఖ్యమంత్రి నితీశ్‌కు గురువారం కూడా అసెంబ్లీలోపలా, వెలుపల తీవ్ర నిరసనలు ఎదురయ్యాయి. ప్రతిపక్ష బిజెపి ఎమ్మెల్యేలు, ప్రత్యేకించి మహిళా సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు ఇతరత్రా గందరగోళానికి దిగిన దశలోనే సవరణల బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందింది.

సవరణలతో ఇకపై ఉండే కోటాల వివరాలు

ఇప్పుడు బీహార్ అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుతో రాష్ట్రంలోని వివిధ కులసామాజిక వర్గాలకు దక్కే కోటాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.
షెడ్యూల్ కులాలకు (ఎస్‌సి) 20 శాతం (ఇప్పటివరకూ ఇది 16శాతంగా ఉంది), ఒబిసిలకు 18 శాతం రిజర్వేషన్లు (ఇప్పటివరకూ ఇది 12 శాతంగా ఉంది), ఇబిసిలకు 25 శాతం రిజర్వేషన్లు (ఇప్పటివరకూ ఇది 18శాతంగా ఉంది), షెడ్యూల్ తెగలకు 2 శాతం రిజర్వేషన్లు (ఇప్పటివరకూ ఇది 1 శాతంగా ఉంది).

బిసిలలో మహిళా కోటాపై వేటు

నితీశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లులో మహిళకు బిసిల కోటాలో ఇప్పటివరకూ ఉన్న 3 శాతం ఉపవర్గీకరణ రద్దు చేశారు. బిసిలు, ఇబిసిలకు ప్రభుత్వ ప్రాధాన్యతా క్రమంలో ఎటువంటి రాజీలేకుండా వ్యవహరించే తమ విధానాన్ని ఈ నేపథ్యంలో నితీశ్ చాటుకున్నారు. కాగా తన స్థానం పదిలం చేసుకునేందుకు కంటితుడుపుగా ఈ కోటా అయింట్మెంటు పద్ధతిని పాటించిన సిఎం నితీశ్ మహిళల పట్ల తనకు ఉన్న దుర్నితిని, వారి పట్ల చులకన భావాన్ని రెండు రోజులు తిరగకుండానే చాటుకున్నారని బిజెపి ఇతర పార్టీలు మండిపడ్డాయి.

మాకు అందిన చిట్టా మేరకు సమగ్ర చర్యలు

ఇప్పుడు ఈ కోటాను తాము ఆషామాషీగా తీసుకురాలేదని , తమకు సమగ్ర సర్వే తేల్చిన గణాంకాల క్రమంలో అందిన వివరాలకు అనుగుణంగా స్పందించామని బీహార్ సిఎం నితీశ్ తెలిపారు. కేవలం ఈ బిల్లునే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా, ఇతరత్రా వెనుకబడి ఉన్న వారిని మరింతగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని నితీశ్ తెలిపారు. బీహార్ తొలిసారిగా కుల గణనకు దిగిన రాష్ట్రంగా ఘనత దక్కించుకుందని, ఇక కేంద్ర ప్రభుత్వం కూడా కులాల వారిగా జనాభా లెక్కలకు దిగుతుందని ఆశిస్తున్నామని సిఎం తెలిపారు. అప్పుడు అన్ని వర్గాల పరిస్థితులపై సరైన అధ్యయనం జరిగి దేశ వ్యాప్తంగా రిజర్వేషన్లపెంపుదలకు వీలేర్పడుతుందని , ఇది కేంద్రంపట్ల తన ఆశ అన్నారు. ఈ సందర్భంగా తాము బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించితీరాలనే డిమాండ్ కూడా చేస్తున్నామని చెప్పారు. ఈ బీహార్ భూమి ప్రాచీనకాలంలో నాగరికతతో, ఆర్థిక పరిపుష్టితో విలసిల్లిందని, ఇది చరిత్ర అని, అయితే పలు చారిత్రక కారణాలతో ఈ విజయపథం ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్పోయిన బీహారీ పూర్వవైభవం తిరిగి పొందేందుకు ప్రత్యేక సాయం అవసరం అని, బీహార్‌కు ఈదిశలో ప్రత్యేక హోదా కల్పించాల్సి ఉందని సిఎం డిమాండ్ చేశారు.

డిసెంబర్ 4 నుంచి 22 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 4 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకూ జరుగుతాయి. మొత్తం 19 రోజుల ఈ సెషన్‌లో 15 సార్లు సభలు సమావేశం అవుతాయి. శీతాకాల పార్లమెంట్ సమావేశాల వివరాలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ గురువారం విలేకరులకు తెలిపారు. నూతన పార్లమెంట్ భవనంలో జరిగే రెండో సెషన్‌గా ఇది నిలుస్తుంది. పలు లెజిస్లేటివ్ వ్యవహారాలు, ఇతర విషయాలు ఈ అమృతకాలంలో సభ్యుల నుంచి ప్రస్తావనకు వస్తాయని, సముచితమైన చర్చకు దారితీస్తాయని ఆశిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సమావేశాలలో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇప్పటి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి), సిఆర్‌పిసిల బదులు కొత్త చట్టాల రూపకల్పనకు బిల్లులు తీసుకువస్తారు. అదే విధంగా ఎవిడెన్స్ యాక్ట్‌ను కూడా ప్రవేశపెడుతారు. ఇప్పటికే వీటికి సంబంధించిన హోం మంత్రిత్వశాఖ స్థాయీ సంఘం మూడు నివేదికలను ఆమోదించింది. ఎన్నికల ప్రధానాధికారి, ఎన్నికల కమిషనర్ల నియామకం అంశం కూడా ప్రస్తావనకు వస్తుంది. ఇక టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై ముడుపులు ప్రశ్నల ఆరోపణలు, ఎథిక్స్ కమిటీ నివేదిక, తదుపరి చర్యల విషయం కూడా ప్రధానంగా చర్చకు రానుంది. ఇప్పుడు జరిగే సమావేశాలు ఈ ఏడాది చివరి సమావేశాలు అవుతాయి. క్రిస్మస్ సెలవు దినాలకు ముందు సెషన్ ముగుస్తుంది. ఈ సెషన్ ప్రారంభానికి ఒక్కరోజు ముందే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతాయి. సంబంధిత ఫలితాల ప్రభావం అధికార, విపక్షాలపై పడే దశలో ఈ సెషన్ జరుగుతుంది.

మొయిత్రా ఎంపి సభ్యత్వంపై వేటు

లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ : టిఎంసి ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ సభ్యత్వంపై వేటుకు ఎథిక్స్ కమిటీ సిఫార్సు చేసింది. ఈ ఎంపి వ్యాపారవేత్తల నుంచి భారీగా ముడుపులు తీసుకుని లోక్‌సభలో నిర్దిష్ట ప్రశ్నలకు దిగారని ఆమెపై క్యాష్ ఫర్ క్వెరీ అభియోగాలు వెలువడ్డాయి. దీనిపై సంబంధిత ఎథిక్స్ కమిటీ విచారణ జరిపింది. 500 పేజీల నివేదిక అందించింది. ఆమె తీవ్రస్థాయిలో సభా హక్కులను గౌరవమర్యాదలను ఉల్లంఘించారని, ఆమె వ్యవహారశైలి చివరకు దేశ భద్రతకు ముప్పు తెచ్చిపెట్టిందని ఎథిక్స్ కమిటీ అభిప్రాయపడింది. ఆమెను లోక్‌సభ సభ్యత్వానికి అనర్హురాలిగా ప్రకటించాలని సిఫార్సు చేశారు. ఓ ఎంపిపై అనర్హత వేటుకు లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫార్సు చేయడం ఇదే తొలిసారి అయి ఉంటుందని లోక్‌సభ సచివాలయం మాజీ సెక్రెటరీ జనరల్ పిడిటి ఆచారి తెలిపారు. ఈ ఎథిక్స్ కమిటీకి బిజెపి ఎంపి వినోద్ కుమార్ సొంకర్ నాయకత్వం వహిస్తున్నారు. కమిటీ గురువారం సమావేశం అయ్యి, మొయిత్రా బహిష్కరణకు సిఫార్సు చేసే నిర్ణయం తీసుకుంది. తరువాత కమిటీ ఛైర్మన్ సోంకర్ విలేకరులతో మాట్లాడారు. కమిటీలోని ఆరుగురు సభ్యులు ఈ సిఫార్సుకు ఆమోదం తెలిపినట్లు, నలుగురు వ్యతిరేకించినట్లు

వివరించారు. కమిటీ నిర్ణయం పూర్తిగా దురుద్దేశపూరితం, అనుచితం అని ప్రతిపక్షానికి చెందిన నలుగురు సభ్యులు విమర్శించారు. అయితే కమిటీలోని కాంగ్రెస్ సభ్యులు ప్రీనీత్ కౌర్ నివేదికకు మద్దతుగా ఉన్నారని తరువాత వెల్లడైంది. మొయిత్రా సభ్యత్వ రద్దుకు కమిటీ సిఫార్సు చేసిన విషయాన్ని పార్లమెంట్ అధికార వర్గాలు కూడా నిర్ధారించాయి. ఎంపి సభ్యత్వ రద్దు సిఫార్సును స్పీకర్ ఓం బిర్లాకు పంపించడం జరుగుతుంది. తరువాత దీనికి అనుగుణంగా స్పీకర్ ఈ అనర్హత వేటు విషయాన్ని అధికారికంగా వెల్లడించడం జరుగుతుందని ఇది ఇప్పటివరకూ ఉన్న పద్ధతి అని మాజీ అధికారి వివరించారు. కాగా వచ్చే పార్లమెంట్ సెషన్‌లో ఎథిక్స్ కమిటీ నివేదికను సభలో ప్రవేశపెడుతారు. దీనిపై చర్చ ఉంటుంది. ఎంపిపై వేటుకు సంబంధించి ప్రభుత్వం తీర్మానం తీసుకురావల్సి ఉంటుంది. ఇది నెగ్గితే ఎంపి సభ్యత్వం రద్దు అయినట్లు అవుతుంది. దీనిని ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. ఎథిక్స్ కమిటీ ఈ ఎంపిపై అభియోగాలు గురించి పలు సార్లు విచారణ జరిపింది. ఆరోపణలకు గురైన మొయిత్రాను, ఆమెపై ఆరోపణలకు దిగిన బిజెపి ఎంపి నిశికాంత్ దూబేను, న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్‌ను విచారించింది. తనకు లాయరు ద్వారా అందిన సమాచారం మేరకు ఈ టిఎంసి ఎంపి లోక్‌సభలో తరచూ అదానీ కంపెనీ వ్యవహారాలపై ప్రశ్నలు వేశారని , ప్రముఖ వ్యాపారి దర్శన్ హీరానందని నుంచి భారీగా ముడుపులు తీసుకుని అదానీపై, ప్రధాని మోడీపై ప్రశ్నలు అడిగేందుకు ఈ ఎంపి తన సభ్యత్వాన్ని వాడుకున్నారని బిజెపి ఎంపి ఆరోపించారు.

న్యాయవ్యవస్థ ఎప్పటికీ ప్రజాపక్షమే..పౌరహితమే

- సిజెఐగా ఏడాది నేపథ్యంలో డివై చంద్రచూడ్ స్పందన
- జనం నమ్మకమే జుడిషయరీకి బలం
- హక్కుల పరిరక్షణకే అత్యంత కీలకం

న్యూఢిల్లీ : దేశంలోని న్యాయవ్యవస్థ ఇప్పటికీ ఎప్పటికీ ప్రజాపక్ష మే అని, ఇది నిరంతరం సాగుతుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ తెలిపారు. దేశ సిజెఐగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆయన చాలా గురువారం ఘాటైన సందేశం వెలువరించారు. పౌరుల కోసం న్యాయవ్యవస్థ ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. ప్రజలు జుడిషియరీపై తమ నమ్మకాన్ని కనబర్చాలి. న్యాయవ్యవస్థ ఎప్పుడూ ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు కట్టుబడి ఉంటుందన్నారు. వారి విశ్వాసం తమ పనితీరుకు ప్రాతిపదిక అవుతుందన్నారు. చీఫ్ జస్టిస్ ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్ ఎప్పుడూ దాపరికం లేకుండా తన అభిప్రాయాలను పంచుకుంటారనే పేరుంది. ఆయన ఏడాది కాల చీఫ్‌జస్టిస్ హయాంలో పలు సమకాలీన అంశాలు, వివాదాస్పద సంక్లిష్ట విషయాలపై తీర్పులు వెలువడ్డాయి. రాబోయే కాలంలో న్యాయ పంపిణీ వ్యవస్థ ప్రభావం మరింత పెరిగేందుకు, సున్నిత అంశాలపై సరైన మార్గదర్శనం చేసేందుకు ఈ తీర్పులు ఉపయోగపడుతాయనే పేరు వచ్చింది. 63 సంవత్సరాల చంద్రచూడ్ న్యాయవాద వృత్తి నేపథ్యపు కుటుంబం నుంచి వచ్చిన వారే. గత ఏడాది ఆయన ఈ న్యాయస్థాన కీలక బాధ్యతలు చేపట్టారు. చీఫ్ జస్టిస్‌గా ఆయనకు మరో ఏడాది గడువు ఉంది. చంద్రచూడ్ తండ్రి వైవి చంద్రచూడ్ కూడా దేశానికి చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించారు. 1978 నుంచి 1985 వరకూ ఈ బాధ్యతలలో ఉన్నారు. కుమారుడు చంద్రచూడ్ ఏడాది పదవీకాలంలో సామాజిక ప్రభావిత విషయాలపై పలు తీర్పులు వెలువరించారు. సుప్రీంకోర్టు 50వ చీఫ్ జస్టిస్‌గా డివై చంద్రచూడ్ వెలువరించిన తీర్పులు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విచారణల క్రమం గురించి సుప్రీం

కోర్టు ఓ వివరాల పత్రం సమర్పించింది. దేశంలో పేరుకుపోయి ఉన్న అత్యధిక సంఖ్యాక కేసుల విచారణ ప్రక్రియల వేగవంతానికి తాము పాటుపడుతామని, ఈ క్రమంలో పౌరుల హక్కుల పరిరక్షణ, మరో వైపు న్యాయమూర్తుల కొరత తీర్చడం తమ లక్ష్యాలని తరచూ ఆయన చెపుతూ ఉంటారు. న్యాయస్థానాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, న్యాయవాదుల పట్ల జడ్జిల మరింత స్నేహభావానికి పాటుపడుతూ వస్తున్నారు. ప్రత్యేకించి న్యాయవాద వృత్తిలోకి మహిళలు మరింత ఎక్కువగా రావల్సి ఉందని కూడా అభ్యర్థించారు.

హైకోర్టుల నుంచి సుప్రీంకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల ప్రమాణం

న్యూఢిల్లీ : అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు నియమితులు అయ్యారు. గురువారం వీరితో ప్ర ధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ప్రమాణం చేయించారు. హైకోర్టుల చీఫ్ జస్టిస్‌లుగా ఉన్న సతీష్ చంద్ర శర్మ, ఆగస్టీన్ జార్జి మసి హ్, సందీప్ మెహతా సుప్రీంకోర్టు జడ్జిలుగా ప్రమాణస్వీకారం చేశా రు. సుప్రీంకోర్టు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు జడ్జిలు, లాయర్లు, ఇతరులు హాజరయ్యారు. కొత్తగా వచ్చిన జడ్జిలతో ఇప్పుడు సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 34కు చేరింది. ఇది సుప్రీంకోర్టులో పూర్తి స్థాయి జడ్జిల బలానికి దారితీసింది. ఇప్పుడు సుప్రీంకోర్టు జడ్జిలు అయిన వారిలో సతీష్ చంద్ర శర్మ ఇప్పటివరకూ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ ఆగస్టీన్ రాజస్థాన్ హైకోర్టు సిజెగా, సందీప్ మెహతా గువహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ ముగ్గురు పేర్లను సుప్రీం కొలీజియం 3 రోజుల క్రితం సిఫార్సు చేసింది. వీరి నియామకాలను నిర్ధారిస్తూ న్యాయమూర్తి అర్జున్ రామ్ మెఘ్వాల్ ప్రకటన వెలువరించారు.

కేరళ సెక్రటేరియట్‌కు బాంబు బెదిరింపు

తిరువనంతపురం: కేరళ సెక్రటేరియట్‌కు బాంబు బెదిరింపు వచ్చిం ది. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సెక్రటేరియట్‌లోని సి బ్బందిని బయటకు పంపారు. స్నిఫర్ డాగ్స్ సహాయంతో క్షు ణ్ణంగా తనిఖీలు చేశారు. సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో అమర్చిన పేలు డు పదార్థాలను పేల్చేస్తామంటూ ఆ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పోలీ స్ కంట్రోల్ రూమ్‌కు గురువారం ఉదయం బెదిరిం పు ఫోన్ కాల్ వ చ్చింది. దీంతో పోలీసులు వెంటనే స్పందించారు. స్నిఫర్ డాగ్స్ సహాయంతో సచివాలయం ఆవరణ, వెలుపల క్షుణ్ణం గా సోదాలు నిర్వహించారు. పార్కింగ్ ప్లేస్‌లోని వాహనాలతోపాటు సమీపంలో ఉన్న షాపుల ను తనిఖీ చేశారు. దీంతో ఆ ప్రాం తంలో కలకలం రేగింది. కాగా, కేరళ సెక్రటేరియట్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ ఫేక్ అని తనిఖీల తర్వా త పోలీసులు నిర్ధారించారు. ఫోన్ కాల్ చేసిన నిందితుడ్ని గుర్తించడంతోపాటు అరెస్ట్ చేసిన ట్లు తెలిపారు.

నెలాఖరుదాకా చంద్రబాబుని అరెస్ట్ చేయొద్దు : సుప్రీం

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో టిడిపి అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వాయిదా వేసింది. దీపావళి సెలవుల తర్వాత దీనిపై తీర్పు వెలువరించనున్నట్లు వెల్లడించింది. పాత ఆర్డర్ ప్రకారం పండుగ సెలవుల అనంతరం తీర్పు ఇస్తామని పేర్కొంది. అటు, ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది. అంతవరకూ చంద్రబాబును అరెస్ట్ చెయ్యొద్దని సిఐడి ని ఆదేశించింది. ఏపీ సీఐడీ పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కోరుతూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. సెక్షన్ 17ఎ నిబంధన ఫైబర్ నెట్ కేసులోనూ ఉన్నందున ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసు తీర్పు వచ్చాక విచారిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా, కేసు ముగిసేవరకూ అరెస్ట్ చేయబోమన్న నిబంధన కొనసాగించాలని, చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం తరపు న్యాయవాదులు గత హామీ మేరకే ఉంటామని కోర్టుకు తెలిపారు. అయితే, కేసు విచారణను ఈ నెల 23కి వాయిదా వేయాలని తొలుత ధర్మాసనం నిర్ణయించగా, సిద్ధార్థ లూథ్రా విజ్ఞప్తి మేరకు ఈ నెల 30కి వాయిదా వేసింది. ఈ కేసులో ఇప్పటికే నోటీసులు జారీ చేసినందున సగం విచారించిన జాబితా కిందకు తీసుకుంటున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబును నిందితుడిగా పేర్కొంటూ విజయవాడ ఎసిబి కోర్టులో సిఐడి పిటి వారెంట్ దాఖలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా టెరాసాఫ్ట్ కంపెనీకి ఫైబర్ నెట్ కాంట్రాక్ట్ ఇచ్చారని పేర్కొంటూ చంద్రబాబుపై అభియోగం మోపింది. టెండర్లు లేకుండానే టెరాసాఫ్ట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చారంటూ.. 2021లో ఫైబర్ నెట్ కేసు నమోదు చేసిన సిఐడి మొత్తం 19 మందిపై అభియోగాలు మోపింది. దీంతో ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు వేసిన పిటిషన్‌ను ఎసిబి, హైకోర్టులో కొట్టివేయగా ఆయన సుప్రీంను ఆశ్రయించారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ కేసులో ఇరు వర్గాల వాదనలు పూర్తి కాగా, గత నెలలోనే సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబాబుపై నమోదైన అన్ని కేసులకు సెక్షన్ 17ఎ వర్తిస్తుందా లేదా అనే దానిపై ఉత్కంఠ నెలకొన్న సమయంలో ఈ తీర్పు కీలకం కానుంది. క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు అనుమతిస్తే చంద్రబాబుకు ఊరట లభిస్తుంది.

IndoStar Capital Finance Limited.
Regd. Office: - Unit No. 505, 5th Floor, Wing 2/E, Corporate Avenue
Andheri- Ghatkopar Link Road, Chakala, Mumbai, Mumbai City, MH -400093, India
స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులను **ఇండోస్టార్ క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ICFC")** అధీకృత అధికారిచే భౌతికముగా స్వాధీనంలోకి తీసుకొనబడినది. రుణగ్రహీతలు మరియు హామీదారు(లు) అనగా 1) **మహ్మద్ అమీనుల్లా షరీఫ్, 2) మహ్మద్ రహమతుల్లా షరీఫ్, 3) జరీన్ సుల్తానా** నుండి SMFG ఇండియా క్రెడిట్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఐకాయి ఉన్న మొత్తాన్ని డిమాండ్ నోటీసు **తేది: 12.04.2021**లో తెలిపిన విధంగా **రూ. 91,22,500/- (రూపాయలు తొంభై ఒక్క లక్షల ఇరవై రెండు వేల ఐదు వందలు మాత్రమే)** మరియు వసూలయ్యే తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలను రాబట్టుకునేందుకు **తేది: 29.11.2023**న ఉ॥ **11.00**గం॥ల నుండి మ॥ **1.00**గం॥ వరకు (ప్రతిసారి 5ని॥ల అపరిమిత పొడిగింపులతో) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికపై సదరు ఆస్తులు విక్రయించబడను.
రిజర్వు ధర: **రూ. 1,36,14,075/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఆరు లక్షల పధ్నాలుగు వేల డెబ్బై ఐదు మాత్రమే)** మరియు బయానా (EMD) **రూ. 13,61,500 (రూపాయలు పదమూడు లక్షల అరవై ఒక్క వేల ఐదు వందలు మాత్రమే)** బయానా డిపాజిట్ చేయుటకు ఆఖరి **తేది: 28.11.2023.**
స్థిరాస్తి వివరణ
తెలంగాణ, హైదరాబాద్, భాదర్ బాగ్ వద్ద గల 385 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 77 చ.గ.లు లేదా 64.37 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 4150 చ.అ.ల విస్తీర్ణము (కామన్ ఏరియా కలుపుకొని) మున్సిపల్ నెం. 13-6-436/5/బి/14 గల ఆవరణములోని మొత్తము 2ప అంతస్తు గల నిర్మించిన ఆస్తి యావత్తు.
అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు **శ్రీ కె. అశోక్ కుమార్‌ను సంప్రదించవలెను, సంప్రదించాల్సిన నెం. 9000624754.** కొనుగోలుదారులు/ బిడ్డర్లు బయానా (EMD) డిపాజిట్ చేయవలెను మరియు మిగిలిన మొత్తాన్ని NEFT/RTGS/DD ద్వారా చెల్లించవలెను. మరిన్ని వివరముల కొరకు SMFG ఇండియా క్రెడిట్/సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
తేది: 09.11.2023 సం/- శ్రీ కె. అశోక్ కుమార్ (అధీకృత అధికారి)
ప్రదేశము: హైదరాబాద్ ఇండోస్టార్ క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇండియన్ బ్యాంక్ Indian Bank
అలహాబాద్ ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD
శ్రీనగర్ కాలనీ బ్రాంచ్
127, తన్మయి అపార్ట్‌మెంట్స్, శ్రీనగర్ కాలనీ,
హైదరాబాద్-500073. srinagarcolony@indianbank.co.in
ఫోన్: 040-23745281, ఫ్యాక్స్: 040-23746054
డిమాండ్ నోటీస్ ప్రచురణ
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు
తేది: 09.10.2023న రిజిస్టర్డ్ పోస్ట్‌ద్వారా పంపబడినది.
దిగువవారికి, 1. శ్రీమతి గాదె విజయలక్ష్మి భర్త శ్రీ జి. వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, ఇ.నెం. 2-22-19/1/31/16, భరణి అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 31-బి, భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.
2. శ్రీ జి. వెంకటేశ్వర రావు (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, ఇ.నెం. 2-22-19/1/31/16, భరణి అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 31-బి, భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.
విషయము: ఇండియన్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ వద్ద రూ. 17.00 లక్షల కొరకు మీ ఐబి గృహ రుణ ఖాతా 6063633299కు సంబంధించి.
తేది: 08.10.2023 నాటికి రూ. 12,97,247.69 (రూపాయలు పన్నెండు లక్షల తొంభై ఏడు వేల రెండు వందల నలభై ఏడు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) రుణాలు మరియు తేది: 09.10.2023 నుండి చెల్లింపు తేది వరకు వడ్డీ ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనారు. **తేది: 08.10.2023 నాటికి రూ. 12,97,247.69 (రూపాయలు పన్నెండు లక్షల తొంభై ఏడు వేల రెండు వందల నలభై ఏడు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే)** రావలిసిన బకాయి మొత్తం తేది: 09.10.2023 నుండి చెల్లింపు తేది వరకు వడ్డీ ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు తిరిగి చెల్లించమని కోరుతూ తేది: 09.10.2023న చట్టం క్రింద బ్యాంక్ నోటీసు జారీచేసింది. సదరు నోటీసు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపగా అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **తేది: 08.10.2023 నాటికి రూ. 12,97,247.69 (రూపాయలు పన్నెండు లక్షల తొంభై ఏడు వేల రెండు వందల నలభై ఏడు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే)** మరియు 09.10.2023 నుండి చెల్లింపు తేది వరకు వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో చెల్లించమని కోరడమైనది విఫలమైనచో దిగువ షెడ్యూల్‌లో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుటకు త